# వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తింపు

-ఆర్యవైశ్య సామాజిక వర్గానికి దక్కిన గౌరవం:-
రవికుమార్ గుప్తా
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఆర్యవైశ్య
కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కు ప్రత్యేక కృతజ్ఞతలు
-ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ
సంస్థ మాజీ చైర్మన్ ఆగీర్ రవికుమార్ గుప్తా
- ఏప్రిల్ 26న రాష్ట్రవ్యాప్తంగా వాసవి మాత జయంతి
ఉత్సవాలు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శుక్రవారం 24 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



## ఆర్టీసీ సమ్మె ప్రభావం లేకుండా

# కట్టుదిట్టమైన భద్రత

### - వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా హామీ

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి): ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, వికారాబాద్ బస్ డిపోను ప్రత్యక్షంగా సందర్శించి భద్రతా పరిస్థితులను సమీక్షించారు. టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె పిలుపు దృష్ట్యా డిపో వద్ద పరిస్థితులను ఆమె సమగ్రంగా పరిశీలించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి, బస్సుల రాకపోకలు, సిబ్బంది హాజరు తో పాటు ప్రస్తుత పరిస్థితులపై వివరాలు సేకరించారు. బందోబస్తులో ఉన్న పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, సమ్మె నేపథ్యంలో విధులకు హాజరయ్యే డ్రైవర్లు, సిబ్బందికి పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్తులైన బస్సులకు నష్టం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించి ఆందోళనలు చేసే వారిపై కఠిన చర్యలు



## పూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను

# సందర్శించిన కలెక్టర్ మను చౌదరి

### - వసతులు, విద్యా ప్రమాణాల పరిశీలన

### - విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్

మేడ్చల్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పూడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలను పరిశీలించడంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించా రు.పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ తల్లిదండ్రులతో ప్రత్యేకంగా చర్చించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా ఇబ్బందిగా ఉందని, పాఠశాలకు స్కూల్ బస్సు కావాలని తల్లిదండ్రులు కలెక్ట ర్‌ను కోరారు. దీనిపై స్పందించిన ఆయన, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మెరుగు పరచాలని పాఠశాల అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య పెరిగి తే, దానికి అనుగుణంగా కొత్త బస్సును కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.పాఠశాలలోని కంప్యూటర్

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చండి

### ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్,( ప్రజా జ్యోతి) ప్రతినిధి: ప్రభుత్వ మొండి వైఖరికీ నిరసనగా దిల్ సుఖ్ నగర్ సిటీ డిపో వద్ద ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్ర మంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించి సమ్మె విరమింపజేయాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యం బాధ్యత రహితం కారణంగానే ఉద్యోగులు సమ్మెకు దిగారన్నారు. కావున ప్రభుత్వం చొరవ తీసుకొని వారి కోరిక నెరవేర్చి సమ్మె విరమించెలా చూడాలని తెలిపారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు



# విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు

**- సమస్య ఏదైనా తమ దృష్టికి తీసుకురండి**

**కుంట్లూరు హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తవిటి రాజేశ్వరి**





**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చేందుకు విద్యార్థుల తల్లిదండ్రుల కోసం కంప్లైంట్ బాక్స్ వచ్చే విద్యా సంవత్సరం(2026-27) నుండి కుంట్లూరు హైస్కూల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని కుంట్లూరు హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తవిటి రాజేశ్వరి అన్నారు. గురువారం కుంట్లూరు ప్రభుత్వ హైస్కూల్లో టీచర్స్ తో పేరెంట్స్ మీట్ింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పలు సమస్యలను చైర్మన్ తవిటి రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు చైర్మన్ సమాధానం ఇస్తూ ప్రభుత్వ బడిలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య తో పాటుగా రుచికరమైన భోజనాన్ని అందించడమే తమ లక్ష్యం అన్నారు. మధ్యాహ్న భోజనంలో ఎలాంటి నాణ్యత కొరవడిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయ బృందం ఎంతో కృషి చేస్తుందన్నారు, మధ్యాహ్నం భోజనం, విద్యార్థుల విద్యా బోధ నపై ఇతర సమస్యలపై ఏమైనా ఫిర్యాదులు చేయడం ఏవైనా ఫిర్యాదులు చేయడం కోసం వచ్చే విద్యా సంవత్సరం(2026-27) నుండి విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఫిర్యాదులను ఒక కాగితంపై రాసి విద్యార్థుల పేరు తల్లిదండ్రుల పేరు ఫోన్ నెంబర్ వంటి పూర్తి వివరాలు రాసి బాక్స్ లో వేయాలని ఆమె తెలిపారు. నెలలో ఒకటి లేదా రెండుసార్లు కంప్లైంట్ బాక్స్ ను ఓపెన్ చేసి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రతి నెల పాఠశాలలో టీచర్లతో తల్లిదండ్రుల మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు హాజరై తమ పిల్లల విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని బయట తిరగకుండా ఇంటివద్దనే ఉంటూ తల్లిదండ్రుల సమక్షంలో వచ్చే విద్యా సంవత్సరానికి ప్రిపేర్ అవ్వాలన్నారు, స్నానాలు, ఈత కొట్టేందుకు సమీపంలోని చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి తరగతికి సంబంధించిన ప్రోగ్రెస్ కార్డ్ అందించడం జరిగింది. అనంతరం స్కూల్లో విద్యనభ్యసిస్తున్న కొందరు విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడంతో తోటి విద్యార్థులు తక్కువ డబ్బులతో వాటిని కొనుగోలు చేసి తినడం ఆసక్తిని కలిగించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం రామ్మోహన్ రెడ్డి, సతీష్, మురళీ కృష్ణ, శ్రీనివాస్, మురళీమోహన్, అరుణ సురేఖ, భాగ్యమ్మ,రమాదేవి, శ్రీదేవి,శిష,అటెండర్ షేక్ అన్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖర్గే వ్యాఖ్యలు.. ప్రజలను అవమానించడమే

**-రంగారెడ్డి జిల్లా కోశాధికారి అమడాపురం నరసింహ గౌడ్**

**బిజెపి పార్టీ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు**

**అమడాపురం రణధీర్ గౌడ్, అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన**



**కొత్తూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ప్రధాని మోదీని తీవ్రవాది'గా సంబోధించడం దేశ ప్రజలను అవమానించడమేనని రంగారెడ్డి జిల్లా కోశాధికారి అమడాపురం నరసింహ గౌడ్ అన్నారు. గురువారం కొత్తూరు మున్సిపాలిటీ చౌరస్తాలో బిజెపి పార్టీ మున్సిపాలిటీ,మండల అధ్యక్షులు అమడాపురం రణధీర్ గౌడ్,అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మూడోసారి ప్రధానిగా సేవలందిస్తున్న మోదీకి 25 ఏళ్ల పాలనా అనుభవం ఉందని వారు పేర్కొన్నారు. జకీర్ నాయిక్‌ను 'శాంతి దూత'గా పేర్కొనడమేంటి? అని ఆయన నిలదీశారు. మల్లికార్జున ఖర్గే.. ప్రధాని మోదీపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వారు అన్నారు. మోదీని ఖర్గే ఉగ్రవాది అని సంబోధించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి,ఏనుగు విజయభాస్కర్ రెడ్డి,వడ్ల ప్రభాకర్,అరవింద్ మీర్జా,మైలారం రాఘవులు,వన్నం శ్రీను,హరికృష్ణ,శ్రీధర్,శివకుమార్ నాయక్,సందీప్ సింగ్,విక్రాంత్,శ్రీశైలం,అప్ప, ప్రశాంత్,బైరమణి నరసింహ, అంబటి శ్రీశైలం, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తింపు

**-ఆర్యవైశ్య సామాజిక వర్గానికి దక్కిన గౌరవం:- రవికుమార్ గుప్తా**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కు ప్రత్యేక కృతజ్ఞతలు**

**-ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆగీర్ రవికుమార్ గుప్తా**

**- ఏప్రిల్ 26న రాష్ట్రవ్యాప్తంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు**



**కొత్తూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తింపు ఎంతో శుభ పరిణామం అని ఆర్యవైశ్య సామాజిక వర్గానికి దక్కిన గౌరవమని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆగీర్ రవికుమార్ గుప్తా అన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని ప్రతి ఏటా "వైశాఖ శుక్ల పక్ష దశమి"నాడు తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆగీరు రవికుమార్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యుల చిరకాల కోరికను మన్నించి, వారి మనోభావాలను గౌరవించినందుకు ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ 26వ తేదీన వాసవి జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ వేడుకల నిర్వహణకు పర్యాటక మరియు సాంస్కృతిక శాఖను నోడల్ విభాగంగా ప్రభుత్వం ప్రకటించింది. వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ఆర్యవైశ్య సామాజిక వర్గానికి దక్కిన గౌరవమని రవికుమార్ గుప్తా పేర్కొన్నారు. ఈ నిర్ణయం పట్ల ఆర్యవైశ్య సంఘాల నాయకులు మరియు భక్తులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**కొత్తూరు ఎంపీడీవో సిహెచ్ అరుంధతి**

**పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సహకారం**

**గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**





**కొత్తూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** గ్రామాభివృద్ధిలో పంచాయతీ పాలక వర్గం,కాకుండా గ్రామస్థులందరూ భాగస్వామ్యం కావాలని కొత్తూరు ఎంపీడీవో సిహెచ్ అరుంధతి అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం కొత్తూరు మండలంలోని గూడూరులో సర్పం చ్ ఉప్పల దయానంద్ గుప్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. డంపింగ్ యార్డ్, కంపోస్ట్ యార్డ్,నర్సరీ ల నిర్వాణ వాటి పనితీరును పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లును సర్పంచ్ దయానంద్ గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి విజయలక్ష్మి,ఉపసర్పంచ్ ఆరోగ్యం,పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు,లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల చేతుల్లోని పిల్లల భవిష్యత్

**కొడిచర్ల తాండ సర్పంచ్ శాంతి విష్ణు నాయక్**





**కొత్తూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** పిల్లల బంగారు భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంటుందని కొడిచర్ల తాండ సర్పంచ్ శాంతి విష్ణు నాయక్ అన్నారు. గురువారంకొత్తూరు మండల పరిధిలోని కొడిచెర్ల తాండ గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో తల్లితండ్రులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తాండ సర్పంచ్ శాంతి విష్ణు నాయక్ పాల్గొని మాట్లాడుతూ..ప్రతి తల్లిదండ్రులు మన పిల్లల బంగారు భవిష్యత్తు కోసం పాఠశాలకు పంపియాలని అదే విధంగా మన పిల్లల భవిష్యత్తు మన చేతిలో ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఎంత కష్టమైన పిల్లలకు బాగా చదువు చదివిపియాలని మన తాండ లోని ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. కాబట్టి తండాలోని ప్రతి ఒక్క తల్లిదండ్రులకు కోరేది ఒకటే ప్రతి ఒక్కరు తమ పిల్లలను తప్పకుండా స్కూల్ కి పంపియాలని సర్పంచ్ కోరారు. పాఠశాలకు సర్పంచ్ తరపున ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని సర్పంచ్ అన్నారు. మన పిల్లలను మనబడిలోని మన తాండలోని చదువుపిస్తే ఇంకా బాగా ఉంటుంది అని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని,ఉపాధ్యాయురాలు శ్రీలత,వార్డ్ సభ్యురాలు శాంతి శ్రీను నాయక్,విద్యార్థులు,తాండ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లి దేవాలయం గర్భగుడి భూమి పూజ

## - పాల్గొని పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పిజేఆర్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ రేణుకఎల్లమ్మ, పోచమ్మ తల్లి దేవాలయం గర్భగుడి భూమిపూజ కార్యమం గురువారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కొరకు తనవంతు సహాయం చేయడం జరిగిందని, ఆలయ అభివృద్ధి నిర్మాణానికి ప్రజలందరి సహకారం అవసరమని, దాతలు ఎవరైనా ఉంటే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించి వారికి తోచిన సహాయమందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్, ఆనంద్, భాలస్వామి, అగ్రవాసు, సంగమేష్, కార్తీక్, రవీందర్, సుధాకర్, ఫాండు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంక బస్తీలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటన



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 23.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం రసూల్‌పుర్ శ్రీలంక బస్తీలో పర్యటించారు. నవ కంటోన్మెంట్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న కాలనీల, బస్తీల సందర్శనలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు.బస్తీ ప్రజల సమస్యలపై దృష్టిపర్యటన సందర్భంగా ఎమ్మెల్యే బస్తీ వాసులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను సవివరంగా తెలుసుకున్నారు.ముఖ్యంగా మంచినీటి సరఫరా, అంతర్గత రహదారులు, శానిటేషన్ సమస్యలు, వీధి దీపాల కొరత వంటి అంశాలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అభివృద్ధి పనులకు హామీఈ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అన్ని మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు.రూ 303 కోట్ల అభివృద్ధి పనులుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమకూరిన రూ.303 కోట్ల నిధులతో ఎలివేటెడ్ కారిడార్లు, నాలాల అభివృద్ధి, ఇతర మౌలిక వసతుల పనులు చేపడుతున్నట్లు తెలిపారు .నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు.స్థానిక నాయకుల పాల్గొనడంఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేతో కలిసి బస్తీ సమస్యలను వివరించారు.

# ట్రాఫిక్ పోలీసుల నిజాయితీకి ప్రశంసలు: ఏసీపి శంకర్ రాజ్

## యజమానికి మొబైల్ అందించిన ట్రాఫిక్ సిబ్బంది



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 23.(ప్రజా జ్యోతి)** :బేగంపేట్--త్రివ ఖల్బైరీ ట్రాఫిక్ పోలీసు లు మరోసారి తమ నిజాయితీని చాటుకున్నా రు. నాచారం, మల్లాపూర్‌కు చెం దిన చైతన్య అనే వ్యక్తి బ్రూక్ బాండ్ సిగ్నల్ వద్ద తన మొబైల్ పోగొట్టుకున్నాడు. సమా చారం అందిన వెంటనే ట్రాఫిక్ సిబ్బంది స్పందించి సీటిఓ జంక్షన్ వద్ద మొబైల్‌ను గుర్తించారు.తర్వాత దానిని సురక్షితంగా యజమానికి అప్పగించారు.ఈ సందర్భ ంగా పిసి తోట సురేష్, హెచ్‌జి మునీందర్ కుమార్ సేవలను అధికారులు అభినం ది ంచారు. విధి పట్ల నిజాయితీగా పనిచేసినందుకు తోట సురేష్‌ను ప్రత్యేకంగా సత్కరించారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన సీపీఎం పార్టీ

## -రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులతో చర్చలు చేసి సమస్యలు పరిష్కారం చెయ్యాలి

## - సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్



**బాలానగర్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) : 2**కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి డిపో ముందు ఆర్టీసీ కార్మికులు ఈనెల 22 నుండి సమ్మె బాట పట్టారు, వారి కీ మద్దత్తు సీపీఎం ఇచ్చింది. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరేకట్లు వ్యవరస్తుంది అని అన్నారు. ఫిబ్రవరి 24 న చలో ఇంద్ర పార్క్ నిర్వహించారు. అప్పటి నుండి ప్రభుత్వం ఒ అధికారులతో చర్చలు చేస్తూనే ఉన్నారు, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టనట్లు ఉంది. సమ్మె బాట పట్టాలని ఉమ్మడి గా జె ఏ సి ఏర్పాటు చేసి 45రోజుల ముందు ఉమ్మడి గా సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెలోకి దిగినారు. ఇప్పటి వరకు కార్మికులతో చర్చలు జరుపకుండా ప్రయివేట్ బస్ లతో ఆర్టీసీ ని నడిపిస్తాం అని మొండి గా చూస్తుంది. కార్మికులు మొండి గా ఉంటే ఎలా ఉంటాదో చూస్తారు. రాష్ట్రం లో ఆర్టీసీ కార్మికులు డ్రైవర్స్ ఒ కండక్టర్స్ ఒ మెకానిక్ వర్కర్స్ లు పని చేస్తున్నారు. వారు ప్రభుత్వం ముందు పెట్టిన డిమాండ్ లు ఆర్టీసీ కార్మికుల ను ప్రభుత్వం లో విలీనం చెయ్యాలి, ఆర్టీసీ ని ప్రయివేట్ పరం చెయ్యొద్దు, కాంట్రాక్ట్ లతో ఎలక్ట్రికల్ బస్ లను అద్దెకు తీసుకుంటూ ప్రభుత్వం కీ నష్టం చేకూరేలా వ్యవరిస్తుంది అది మానుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వమే ఎలక్ట్రికల్ బస్ లను కొనుగోలు చేసి నడపాలి దాని మూలం గా ఆర్టీసీ కార్మికులే నడుపుతారు. ఉన్న బస్ లనే ఎలక్ట్రికల్ బస్ లు మర్చితే మరింత ఉపయోగం గా ఉంటుంది. ఆలా చెయ్యకుండా ప్రభుత్వ సొమ్మును కాంట్రాక్టు లకు ఇస్తూ కార్మికులను రోడ్ ల పదేయ్యడం కాంగ్రెస్ ప్రభుత్వం కీ తగదు అని హెచ్చరించారు. కార్మికులు రిటైర్ అయితే వారికి ఇచ్చే బెనిఫిట్స్ గ్రాడ్యుటీ లు 2సం. ల నుండి ఇవ్వకుండా ఉంటున్నారు ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు ఏ. విజయ, ధర్మ రావు, రాములు, సతయ్య, జోగారావు, తాజ్ ఒద్దీన్ పాల్గొన్నారు.

# పూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మను చౌదరి

## - వసతులు, విద్యా ప్రమాణాల పరిశీలన

## - విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్



**మేడ్చల్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పూడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలను పరిశీలించడంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించారు.పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ తల్లిదండ్రులతో ప్రత్యేకంగా చర్చించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా ఇబ్బందిగా ఉందని, పాఠశాలకు స్కూల్ బస్సు కావాలని తల్లిదండ్రులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన ఆయన, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మెరుగుపరచాలని పాఠశాల అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే, దానికి అనుగుణంగా కొత్త బస్సును కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.పాఠశాలలోని కంప్యూటర్ అలాగే సైన్స్ ల్యాబ్‌లను కలెక్టర్ తనిఖీ చేశారు. ల్యాబ్ ఇన్‌స్ట్రక్టర్లతో మాట్లాడి ప్రయోగాల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలను పెంచేందుకు పాఠశాలకు ఇంకేవైనా అవసరాలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచిగా ఉందా మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట సిబ్బందితో మాట్లాడి వారికి కావాల్సిన వంట సామాగ్రి లేదా, ఇతర పరికరాల అవసరాల గురించి ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధి కారి విజయకుమారి, డిప్యూటీ తహసీల్దార్ అనూష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చందన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శంకరయ్య ఇతర పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చండి

## ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ప్రభుత్వ మొండి వైఖరికీ నిరసనగా దిల్ సుఖ్ నగర్ సిటీ డిపో వద్ద ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించి సమ్మె విరమింపజేయాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యం బాధ్యత రహితం కారణంగానే ఉద్యోగులు సమ్మెకు దిగారన్నారు. కావున ప్రభుత్వం చొరవ తీసుకొని వారి కోరిక నెరవేర్చి సమ్మె విరమించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య పురి డివిజన్ బారాస పార్టీ యువ నాయకులు సొంటి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్టీసీ యూనియన్ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లీ అమ్మవార్ల ఆలయ గర్భగుళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లీ అమ్మవార్ల ఆలయ గర్భగుళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లి ఆశీసులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, శశి పట్వారి, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, అగ్రవాసు, సంగమేష్, మహేష్, బాలస్వామి, శ్రీనివాస్, రవీందర్, మహేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోప్రపంచ పుస్తక దినోత్సవం వేడుకలు




**ఉప్పల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) తెలుగు విభాగం ఆధ్వర్యంలోప్రపంచ పుస్తక దినోత్సవం (ప్రపంచ కాపీ హక్కుల దినోత్సవం) ఏప్రిల్ 23న విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమాన్ని సభాధ్యక్షులు డా.కె.విజయ్ కుమార్ ప్రారంభించగా తెలుగు సహాయాచార్య జె.విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు.ప్రముఖ స్త్రీవాద కథా రచయిత్రి, కవయిత్రి, వ్యాసకర్త, కాలమిస్ట్, సామాజిక కార్యకర్త, హస్మిత ప్రచురణకర్త, సంపాదకురాలు, విశ్రాంత గ్రంథపాలకురాలు బండారు విజయ ముఖ్య అతిథిగా విచ్చేసారు. గ్రంథపఠన ఆవశ్యకతని గురించి విస్తృత ఉపన్యాసం చేశారు. పుస్తకాలే విద్యార్థులకు నేస్తాలు, సమస్తాలు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కథారచన చేస్తే హస్మిత ప్రచురణలు పుస్తకంగా తీసుకొని వస్తుందని తెలిపారుఎమరో ముఖ్య అతిథి బాలసేవారత్న, కాంతి ఫౌండేషన్ స్థాపకులు శ్రీ కందుకూరి రాము 'మరో గ్రంథాలయ ఉద్యమ పోస్టర్లు' ప్రదర్శించి విద్యార్థులను ఉత్తేజితం చేసి గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకుని వెళ్ళాలని కోరారు.ఈ సందర్భంగా జరిగిన "నాకు ప్రేరణనిచ్చిన పుస్తకం" అనే భావాంశం ఆధారంగా జరిగిన వ్యాసరచన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వాసంతి, మనీష, మల్లీశ్వరి, అమృతజ్యోతి, అశోక్, నిదా ఫాతిమాలు బహుమతులు సాధించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్యానారాయణ ,గ్రంథపాలకులు డా.ఆర్.చంద్రసాగర్, డా.జి.తిరుపతయ్య, పి.విజయ్ కుమార్, డా.రాజశ్రీ, డా.ఎస్ యమునారాణి, కె.గీత, డా.వి.శ్రీనివాసరావు, డా.పి.వెంకటేశ్వర్లు, స్రవంతి, అనూరాధ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరికాయలు కొట్టిన ప్రతి పని ఒక్కొక్కటిగా పూర్తి చేస్తాం

### బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



**ఉప్పల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** రూ.35 లక్షల వ్యయంతో రాఘవేంద్ర నగర్ పోచమ్మ గుడి నుండి అన్నపూర్ణ కాలనీకి వెళ్లే దారిలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కాలనీవాసులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, కార్పొరేటర్ పదవీకాలం చివర్లో ఎమ్మెల్యే గారి ప్రత్యేక చొరవతో తీసుకొచ్చిన అభివృద్ధి పనుల శాంక్షన్లపై కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ "పనులు కావు శాంక్షన్ కాలేదు" అంటూ అసత్య ప్రచారం చేశారని విమర్శించారు. అలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు మా హయాంలో శాంక్షన్ అయినా మొత్తం 14 కోట్ల రూపాయల పనులు ప్రతి పనిని ఒక్కొక్కటిగా పూర్తి చేస్తాం"అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విఠల్ యాదవ్, మారయ్య, రాజబాబు, దేవులపల్లి యాదగిరి, నరేందర్ గౌడ్, మన్సూర్, గుజ్జ రాజు, అప్పు, పరశురాం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యలో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానం**



**చేవెళ్ల, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** విద్యార్థినిలు విద్యలో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య సూచించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మోడల్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేసిన ఎమ్మెల్యే, వారి ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇంటర్మీడియట్‌లో అలవర్చుకున్న క్రమశిక్షణే జీవితాంతం మీకు తోడ్పడుతుంది. చదువులో మరింత కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మంచి స్థానాలను సంపాదించాలని కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పురం దాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు, బండారి శైలజ ఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మంగలి కళ్యాణి యాదగిరి, కృష్ణ నాయక్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గిరిధర్ రెడ్డి ఖదీర్ పాషా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నపరెడ్డి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు స్కూల్ సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు.!

### వేసవిలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి అధికారులను ఆదేశించిన చైర్మన్ సుదర్శన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం 23 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి అధికారులకు తెలిపారు. వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 20,24వార్డులో చైర్మన్ సుదర్శన్ రెడ్డి, మున్సిపాల్ కమిషనర్ సుదర్శన్ తో కలిసి కాలనీలల్లో పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నీటి సమస్య తలెత్తవొద్దని, బోర్లు రిపేర్లు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, పైపులైన్ పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సమస్య ఉన్న ప్రాంతాల్లో ముందస్తు ప్రణాళికతో నీటిని అందించాలని సూచించారు. నీటి సమస్య ఉన్న వార్డులలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని వార్డులల్లో అండర్ డ్రైనేజ్, వీధి లైట్ల సమస్యలను తక్షణమే తీర్చాలని, ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా నీటి సమస్య ఉత్పన్నమైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12, 20, 24వార్డుల కౌన్సిలర్లు మంద జయ మహేష్, గూడురు గిరి, త్రిలోక్ కుమార్, అధికారులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల ధర్నాకు సంఘీభావం తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికుల సంక్షేమం అంటూ అలవిగాని హామీలిచ్చి రెండున్నరేండ్లుగా మాటలతో మభ్యపెడుతున్న మోసపు కాంగ్రెస్ సర్కార్ ను నిలదీస్తూ.. తిరగబడ్డ ఆర్టీసీ సిబ్బందికుషాయిగూడ డిపో వద్ద ధర్నా కు సంఘీభావం తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాల్సిందేనని నినదించి.. ఉద్యోగ భద్రత కల్పించాలని డిపోలు దద్దరిల్లేలా గర్జించింది.డిమాండ్లు నెరవేర్చకపోతే మరో సకల జనుల సమ్మె తప్పదని రేవంత్ సర్కార్‌కు హెచ్చరిక .ఆర్టీసీ సమ్మెను భగ్నం చేసే కుట్ర జరుగుతోంది కుట్రలు కాదు కావాల్సింది పరిష్కారం. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవే ర్చాలి. లేదంటే ఉద్యమం ఉదృతం చేస్తాం. అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో ఏబీవీపీ ఆందోళన...ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై క్లాసుల బహిష్కరణ

**- రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలు రాజు**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) శాఖ ఆధ్వర్యంలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో విద్యార్థులు క్లాసులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలు రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సరైన విధంగా స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇది విద్యార్థుల హక్కులను కాలరాయడమే కాకుండా వారి భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెట్టే చర్య అని తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది కాలేజీ యాజమాన్యాలు, ప్రభుత్వానికి సంబంధించిన విషయం కాగా, దానిని విద్యార్థులపై మోపడం అనేది అన్యాయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను మానసికంగా వేధించడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీ అయిన జేఎన్టీయూ కూడా ఏప్రిల్ 30 లోపు రీయింబర్స్‌మెంట్ రాకపోతే విద్యార్థులు బకాయిలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ, లేదంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల న్యాయం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టిహెచ్ అధ్యక్షురాలు దీపిక, వైస్ ప్రెసిడెంట్ నవదీప్, జాయింట్ సెక్రెటరీ రాజేష్‌తో పాటు కార్యకర్తలు విమల్, మనోజ్, సతీష్, అపూర్వ, శీను తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంత గూడు కల నెరవేర్చిన ప్రభుత్వం

**- ఇందిరమ్మ పథకంతో పెంకిటిల్లుల నుంచి పక్కా ఇళ్లలోకి మారిన పేద కుటుంబాలు**

**- బీఆర్ఎస్ హయాంలో కలలుగానే మిగిలిన ఇళ్లు...కాంగ్రెస్ పాలనలో నిజమైన సొంత గూడు**

**- అర్హులకు ఇళ్లు అందించిన ప్రభుత్వానికి లబ్ధిదారుల కృతజ్ఞతలు**



**శామీర్ పేట్, ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి)** పేదలకు సొంత గూడు కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు. గురువారం మూడుచింతపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మాపూర్ లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిందని, ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ కటికల శ్రీవాణి వైద్యనాథ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, లక్ష్మాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికల గోపి, నాయకులు మర్యాల వీరేశం గుప్తా,కీసరి నర్సిములు, బండి రవీందర్,బందెల యాదగిరి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శిక్షణ కార్యక్రమాలకు మరింత సహకారం

**- ఎమ్మెల్యే మాల్రెడ్డి రంగారెడ్డి**

**- ఎమ్మస్ కంప్యూటర్ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ**

**- శిక్షణతో యువతలో నైపుణ్యాలను వెలికి తీయవచ్చు**

**- శిక్షణార్ధులకు సర్టిఫికెట్ల బహుకరణ**




**యాచారం, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** కురుమిద్దలో ఎమ్మాస్ కంప్యూటర్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ పూర్తవడంతో గురువారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొని యువతకు సర్టిఫికెట్లు బహుకరించారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్, కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చు అన్నారు. శిక్షణ పొందిన యువత మెరుగైన స్థానాల్లో స్థిరపడాలని కోరారు. గ్రామాల్లో ఇలాంటి శిక్షణ కేంద్రాల ద్వారా యువతను మరింత ప్రోత్సహించవచ్చు అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. శిక్షణ కార్యక్రమాలకు ప్రభుత్వ పరంగా సహకారం అందించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవ డాక్టర్ బీసీ పాల్ మాట్లాడుతూ..భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించి, బీదవారి అభివృద్ధికి తమవంతు సహకారం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ కేపీవి రాజు, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, ఏమ్మాస్ మినిస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ ఎస్.దేవకుమార్, క్రిస్టఫర్ సత్యరాజ్, ట్రేజరర్ కె.ఆనంద్ ప్రేమ్ రాజ్, తదితరులున్నారు.

# చదువే మనిషికి నిజమైన సంపద

**- విద్యార్థులు చదువుతోనే ఉన్నత శిఖరాలను చేరుతారు**

**- చదివిన జ్ఞానం జీవితం మొత్తం దారి చూపించే దీపం.**

**- చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య**

**గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**



**షాబాద్ ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోనీ మోడల్ కాలేజీ లో ఇంటర్మీడియట్లో అత్యధిక ప్రతిభ సాధించిన విద్యార్థినులను సన్మానించిన స్థానిక శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్యతో కలిసి విద్యార్థులను శాలువా మరియు మోమెంటోస్ తో సన్మానించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. వారు మాట్లాడుతూ.... ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థినులను సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు . ఈ సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రోజు సన్మానం పొందుతున్న ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారనమన్నారు . మీ విజయం మీ కుటుంబానికి మాత్రమే కాదు, మన సమాజానికి కూడా ప్రేరణయని కొనియాడారు. ముఖ్యంగా చదువు వాళ్ళ పొందిన వినయం,విచక్షణ , సంస్కారం అన్ని జీవితంలో కనిపించాలన్నారు . చదువు మనిషికి ఆత్మగౌరవాన్ని ఆత్మవిశ్వసనీ పెంపోందిస్తుందని చెప్పారు . చదువు చిన్నదైనా పెద్దయిన ఆర్థిక భద్రతతో సమాజంలో గౌరవాన్ని పెంచుందన్నారు . ఆడపిల్లలు విద్యలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరం. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు . మీరు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలకు చేరాలని కోరుకుంటున్నాను. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగితే మీరు ఏ లక్ష్యాన్నైనా సాధించగలరు. మీరు భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజినీర్లు, అధికారులు అవుతూ దేశానికి సేవ చేయాలని చెప్పారు .మీ అందరికీ మరోసారి అభినందనలు తెలియజేస్తూ, మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ కవిత, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, అశోక్, లావణ్య చెన్నయ్య, స్వరూప మహేందర్ గౌడ్, మాణిక్యం, పావని చెన్నయ్య, శాంతమ్మ యాదయ్య, నాయకులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రఫిక్, అశ్విని, మహేష్, విష్ణువర్ధన్ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

## కొత్త ఇంట్లో సంతోషంగా ఉండాలి

**పెంజర్ల సెక్రటరీ గౌస్ పాషా, వార్డ్ సభ్యులు**

**హైదరాబాదులో పెంజర్ల ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి నూతన గృహప్రవేశం**



**కొత్తూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** కొత్త ఇంట్లో పెంజర్ల ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి సంతోషంగా ఉండాలని పెంజర్ల సెక్రటరీ గౌస్ పాషా,వార్డ్ సభ్యులు అన్నారు. గురువారం హైదరాబాద్లోని బాలాపూర్ లో పెంజర్ల ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి పెంజర్ల సెక్రటరీ గౌస్ పాషా,వార్డ్ సభ్యులు మంద మాధవి శ్రీను యాదవ్,మామిడి రాజేందర్ రెడ్డి,కావలి రమాదేవి శేఖర్,దేశాల శారద జైపాల్, కమ్మరి వేదాంత చారి,అర్బాస్ కటికే మైబు,రాముట్ల రాములు, ఎర్రోళ్ల ప్రశాంత్,మాసాని ప్రసాద్, హాజరయ్యారు.

## రికార్డులు ఎప్పటికప్పుడు పొందుపరచాలి

**జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్**

**రికార్డుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దు**



**యాచారం, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** గ్రామ పరిపాలనలో గ్రామపంచాయతీ రికార్డులు సక్రమంగా నిర్వహించడం ప్రధానమైన అంశమని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ చెప్పారు. గురువారం మండల పరిధిలోని తమ్మలోనిగుడ గ్రామపంచాయతీని డిపిఓ, ఎంపీఓ శ్రీలత ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.. గ్రామసభల మినిట్స్ బుక్స్, పంచాయితీ నిధుల వ్యయం, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ ఖర్చులు, ఉపాధి హామీ పనుల రికార్డులు, జనన మరణాల రికార్డులు ఇంకా ఇతర రికార్డులు క్రమం తప్పకుండా పొందుపరచాలని రికార్డులను సజావుగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని ఆదేశించారు. అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. వేసవిలో ఏ మొక్క ఎండిపోకుండా క్రమం తప్పకుండా నీళ్ళు అందించాలన్నారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించవద్దని మొక్కల్ని మరింత పరిపుష్టంగాను, ఏపుగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లను మంజూరు చేయాలి

**కలెక్టర్ మనో చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మీడియా కమిటీ సభ్యులు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :**మేడ్చల్ జిల్లా మీడియా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ మనో చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో కలిసి సత్కరించారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్న లిస్టులందరికీ అక్రిడిటేషన్లను మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఇందుకు స్పందించిన ఆయన జీవో మేరకు తప్పనిసరిగా అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా జర్నలిస్టులను గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో అక్రిడిషన్ కమిటీ సభ్యులు మోతే వెంకట్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, రామారావు, రవి, సునీల్, ప్రసాద్, భూపాల్, రాజేష్ రెడ్డి, యూ సుఫ్ దిన్, అబుద్ స్వామి, జిల్లా పౌర సంబంధాల అధికారిని స్వర్ణలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివంగత గీతకు ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాళి



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 23.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే జ్ఞాని సాయన్న, సతీమణి గీత బుధవారం పరమపదించడంతో, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం అశోక్ నగర్‌లోని వారి నివాసానికి వెళ్లి గీత పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన గీత ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటంబానికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గీత మరణం పట్ల స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## అంతారం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు



**షాబాద్ ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి )** షాబాద్ మండల పరిధిలోని అంతారం గ్రావంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు . ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ పామ్ తోటల స్థాపన, నిర్వహణ, ఎరువుల వినియోగం మరియు అధిక దిగుబడులు సాధించే విధానాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల హార్టికల్చర్ అధికారి కీర్తి హాజరై, ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యత, ప్రభుత్వ పథకాలు మరియు రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీల గురించి వివరించారు. ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్ కుమార్ మాట్లాడుతూ, రైతులు ఆయిల్ పామ్ సాగుపై ఉన్న సందేహాలను ఈ సదస్సు ద్వారా నివృత్తి చేసుకో వచ్చని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆయిల్ ప్లమ్ డిస్ట్ టెక్నికల్ మ్యాంగర్ ప్రమోద్ అంతారం గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుచ్చయ్య, ఉప సర్పంచ్ మహేందర్, గ్రామ నాయకులు పద్మారావు, ముజుబ్, జంగయ్య, గ్రామ రైతులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రగతి నగర్‌లో సీనియర్ దంపతుల స్వర్ణ వివాహ వేడుకలు ఘనంగా



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ప్రగతి నగర్‌కు చెందిన సీనియర్ సిటిజన్ దంపతులు రామ కోటేశ్వర్ -- భాగ్యలక్ష్మీ వారి 50వ వివాహ వార్షికోత్సవం మరియు రామ కోటేశ్వర్ 75వ జన్మదినం సందర్భంగా నిర్వహించిన వేడుకలో పాల్గొని, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి అన తరం హన్మంతన్న మాట్లాడుతూ ....ఈ దంపతుల దాంపత్య జీవితం మరెన్నో సంవత్సరాలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థి అమరవీరుల స్మారక స్తూపాన్ని నిర్మిస్తాం : జూపల్లి కృష్ణారావు

**వేలాదిగా తరలివచ్చిన కళాకారులు ఉద్యమకారులు**

**వీరులారా వందనం కొత్త వర్షన్ పాట విడుదల**

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

**తెలంగాణ ఉద్యమాన్ని తలపించిన దరువు జాతర.**


**ఆలోచింపచేసిన దరువు డాక్యుమెంటరీ.**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)** సిద్దిపేట డిగ్రీ కళాశాలలో 1999 లో పిడికెడు మందితో మొదలైన దరువు కళాబృందం తెలంగాణ ఉద్యమంలో కీలకమైన పాత్ర వహించినదని పలువురు వక్తలు కొనియాడారు. దరువు తెలంగాణ సాంస్కృతిక చైతన్య వేదిక ఏర్పడి 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా రవీంద్రభారతిలో రజతోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టూరిజం సాంస్కృతిక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దరువు కళాబృందం అంటేనే తెలంగాణ రాష్ట్రంలో మంచి పేరున్న సంస్థ అని తెలంగాణ ఉద్యమంలో వీరోచితమైన పోరాటపటిమ చూపిన సంఘమని తెలంగాణ ఉద్యమాన్ని తమ ఆటపాటలతో ఉత్తేజపరిచి తెలంగాణ ప్రజలు నష్టపోయిన వైనాన్ని తెలంగాణ రావడం వల్ల వచ్చే లాభాలు కళ్ళకు అద్దినట్లు తమ సాంస్కృతిక ప్రదర్శన ద్వారా చూపించారని అన్నారు. దరువు వ్యవస్థాపకులు దరువు ఎల్లన్న దరువు రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న ఈ సంఘానికి రెండు కళ్ళ లాంటి వారిని కొనియాడారు, తెలంగాణ సాధించుకోవడంలో విద్యార్థుల పాత్ర ముఖ్యమైనదని అందులో ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన భూమిక పూజించిందని అందువల్ల త్వరలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి అమరవీరుల స్మారక స్తూపాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు, దరువు ప్రతినిధులు దరువు ఎల్లన్న దరువు అంజన్న ప్రజా కళలను బతికించుకుందామనే సదుద్దేశంతో ఒక రీసెర్చ్ సెంటర్ ని నిర్మించాలని కోరగా తప్పకుండా ప్రభుత్వం తరఫున నిర్మిస్తామని హామీ ఇచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల స్మారకార్థం ఒక రోజును అమరవీరుల మారక దినంగా అధికారికంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు, తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ దరువు కళాబృందంతో నాకు 25 ఏళ్ల సంబంధం ఉందని దరువు అంజన్న మా గజ్వేల్ ప్రాంతంలో ఎన్నో ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు గుర్తు చేశారు దరువు కళాబృందం యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యమానికి ఒక దిక్సూచిగా నిలిచిందని ఎల్లన్న అంజన్న చేసిన త్యాగాలను గుర్తు చేశారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ అంజన్న, ఎల్లన్న తమ ఇంటి పేరుని దరువుగా మార్చుకున్నారని, వీరిద్దరితో తెలంగాణ ఉద్యమామంలో చాలా వేదికలు పంచుకున్నామని చాలాసార్లు పాటలు పాడమని, విద్యార్థి ఉద్యమకారులుగా వీరిద్దరూ ఎంతో త్యాగం చేశారని వారి త్యాగం వెలకట్టలేనిది అదేవిధంగా కళాకారుల జీవితాల్లో సైతం వెలుగు నింపడానికి అనునిత్యం పోరాడుతున్నారని పొగిడారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ దరువు కళాబృందం లేకుంటే నేను ఎమ్మెల్యే అయ్యే వాడిని కాదని దరువు కళాబృందం నుండి వచ్చిన పాటలు విని సామాజిక స్పృహని మరింత పెంచుకున్నానని నా జీవితంలో దరువు సంస్థను మర్చిపోను అని అన్నారు . బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనుగాస్ గౌడ్ మాట్లాడుతూ అణగారిన బడుగు బలహీన వర్గాలు ఆటపాటలకు మాత్రమే పరిమితం కావద్దని రాజ్యాధికారం దిశగా ప్రయాణం సాగించాలని అప్పుడే వెలివాడ ప్రజల్లో వెలుగులు నిండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు దరువు ఎల్లన్న రాసిన నూటికి 85 కూటికి లేని వాళ్ళు కూడితె రాజ్యమన్నాడే మాన్య కాన్షిరాము అనే పాట నాకు ఇన్స్పిరేషన్ అని అన్నారు. తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ దరువు అంటేనే పేద కళాకారుల హాజరు అని ఉస్మానియా ఉద్యమంలో దరువు కళాకారుల త్యాగాలను చూసి చలించిపోయేవాడిని నేడు అదే కళాబృందంతో కలిసి వేదిక పంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ దరువు కళాబృందం దరువు బ్రదర్స్ దరువు ఎల్లన్న దరువు అంజన్న అంటే కళా రంగంలో నాకు ఆదర్శమని అందుకే వారిపై ఒక పాట రాశానని ఆ పాటను సబికులకు వినిపించి ఆలోచింప చేశారు, తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పద్మాచారి మాట్లాడుతూ దరువు కళాబృందం ఇప్పటికి చేసింది చాలా అయినప్పటికీ భవిష్యత్తులో కళాకారుల గురించి ఇంకా ఎంతో చేయాల్సి ఉందని ఇప్పుడు ఉన్న ప్రభుత్వం మంత్రి జూపల్లి గారు విశాల హృదయాలని అందుకే ఈ సమయంలో కళాకారులకు సేవ చేసే ప్రయత్నం చేయాలని అన్నారు, ఈ సందర్భంగా దరువు ప్రచురించిన ఓ యుద్ధం, వీరులారా వందనం,పాట ముచ్చట, అనే మూడు పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార్ గ్రహిత పసునూరి రవీందర్ మాట్లాడుతూ దరువు ఎల్లన్న దరువు అంజన్న ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడే ఉంటారని వారు స్వార్థం లేని కళానేతలని వారితో కలిసి తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా ఉండడం ఆనందంగా ఉందని అన్నారు, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ ప్రపుల్ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల జాగను, వృద్ధులకు పెన్షన్లను ఇతర హక్కులను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్వాహకులు దరువు ఎల్లన్న దరువు అంజన్న మాట్లాడుతూ దరువు జాతర నిర్వహించడంలో తమకు అండగా నిలిచిన మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నిర్వహణ భాగంలో సహాయం అందించిన దుర్గం భాస్కర్ కొండపాక విజయ్, శ్రీనివాస్, తిరుమల్ కు కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నలుమూలల నుండి విచ్చేసిన కళాకారులు తమ ఆటపాటలతో తెలంగాణ ఉద్యమ రోజుల్ని గుర్తు చేశారు. కళాకారులు ఆలపించిన పాటలు సబికుల్ని అలరింపచేసాయి. ఈ సందర్భంగా కోంద్ర కుమార్,జువ్వాజి ప్రవీణ్, రాకేష్ లు దరువు అంజన్న దరువు ఎల్లన్నలపై రికార్డు చేసిన పాటను అదేవిధంగా రాయపోల్ గ్రామం స్వామి రికార్డు చేసిన అవ్వ నేను బడికి పోతనే అనే పాటను విడుదల చేశారు.

# గంగను భూమికి తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన త్యాగం సేవాభావానికి నిత్యస్ఫూర్తి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి )** భగీరథ మహర్షి జయంతిని పురస్కరి ంచుకొని జగద్గిరిగుట్టలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై భగీరథ మహర్షి విగ్ర హానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మానవాళి సంరక్షణకై గంగను భూవిపైకి తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన త్యాగం సేవాభావానికి నిత్యస్ఫూర్తి అని, భగీరథుడి సంకల్పం మన పనిలో అసాధ్యం కానిది ఏది లేదనే విషయాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు సుదర్శన్ సాగర్, వైస్ చైర్మన్ రాములు సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్ భీమయ్య సాగర్, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, బాబు గౌడ్, పాపులు గౌడ్, విటల్, దాసు, మల్లేష్ గౌడ్, శశిధర్ ముదిరాజ్, ప్రభాకర్, మెట్ల శీను, గోపాల్, మహేందర్, నాని, ముంతాజ్, అంజి, భూపతి రెడ్డి, త్రివేణి, పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న 21 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు చేస్తున్న ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు
- అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని పట్టుకున్న సర్పంచ్
- గ్రామంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే సహించేది లేదు
- జూలపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్



**తలకొండపల్లి ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి);** పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా విక్రయిస్తున్నారని తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని గురువారం పట్టుకొని గ్రామ పంచాయతీకి తరలించి అధికారులకు సమాచారం అందించారు.స్పందించిన అధికారులు ఆర్ఐ శ్రవణ్,జిపిఓ నర్సింహా వాహనాన్ని తనిఖీ చేసి, బియ్యం సంచులను తరలిస్తున్న డ్రైవర్‌ను,మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని,వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.విచారణలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్టుగా గుర్తించామని వెల్లడించారు.అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకోవడంలో సహకరించిన సర్పంచ్ శేఖర్ యాదవ్‌కు అధికారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్‌తో పాటు,జూలపల్లి గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.అలాగే 7వ వార్డు సభ్యులు జి.జగదీష్,వి.గోవర్ధన్,ఎ.గోవర్ధన్,డి.అశోక్,జి.మణికంఠ,మాజీ డిప్యూటీ సర్పంచ్ బి.తిరుపతి,కె.సుధాకర్,కే.శివ,నాగయ్య మరియు బి..మధు తదితరులతో పాటు గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల కల నిజం చేసిన ప్రజా ప్రభుత్వం!

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చేవెళ్ల ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** గుడిసెల్లో జీవిస్తున్న పేదలకు గౌరవప్రదమైన ఇళ్లను అందిస్తూ... వారి సొంతింటి కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం ఖానాపూర్ గ్రామం షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డి గూడ, కొమరబండ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి భద్రతతో కూడిన నివాసం కల్పించడమే లక్ష్యమని అన్నారు."ఇల్లు అనేది నాలుగు గోడలు మాత్రమే కాదు... ఒక కుటుంబానికి గౌరవం, భద్రత, భవిష్యత్తుకు పునాది" అని పేర్కొన్నారు. పేదలు గుడిసెల జీవితం నుంచి బయటపడి సొంత ఇల్లు కలను సాకారం చేసుకోవడం ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో లబ్ధిదారుల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. ప్రజల ఆశీర్వాదాలతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఖానాపూర్ సర్పంచ్ గజగాని సింధూర, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి రాములు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, చింటూ, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్త్ డే సందర్భంగా భారీగా మొక్కలు నాటిన రాధే గ్రూప్, సంకల్పతరు


- భవిష్యత్తరాలకు కూడా చోటిద్దాం, పుడమితల్లిని కాపాడుకుందాం - రాధే దగ్గుమల్ల



**సోమాజిగూడ,ఏప్రిల్23(ప్రజాజ్యోతి) :** భూమాతకు నివాళిగా మరియు స్థిరమైన అభివృద్ధిపై తన నిబద్ధతను తెలియజేస్తూ రాధే గ్రూప్ ఎర్త్ డే సందర్భంగా శ్రీరామ్ నగర్ కమ్యూనిటీ సైట్‌లో సంకల్పతరు ఫౌండేషన్ సహకారంతో భారీ మొక్కల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాధే గ్రూప్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని మొత్తం 150 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాధే గ్రూప్ చైర్మన్ మరియు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు హాజరై కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆయనతో పాటు దగ్గుమల్ల సుజాత కూడా పాల్గొన్నారు. అదేవిధంగా రాధే కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాధే దగ్గుమల్ల, భార్య దగ్గుమల్ల ఎస్తర్ ప్రియాంక కలిసి, డైరెక్టర్ రాజీవి దగ్గుమల్ల, సంస్థకు చెందిన సీనియర్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఎర్త్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, రాధే గ్రూప్ పర్యావరణ పరిరక్షణపై ఉన్న దృఢ సంకల్పాన్ని ప్రతిబింబించిందన్నారు. కేవలం భవనాలు నిర్మించడం మాత్రమే కాకుండా, పచ్చదనం మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందన్నారు. పర్యావరణ పరిరక్షణ మరియు భారీ స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిన సంకల్పతరు ఫౌండేషన్‌తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా, రెండు సంస్థలు సమాజంలో పచ్చదనం పెంపొందించేందుకు తమ కట్టుబాటును చూపించాయన్నారు. ఈ సందర్భంగా దగ్గుమల్ల ప్రసాదరావు మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ ఎంతో కీలకమని, వాతావరణ మార్పులు మరియు అడవుల నరికివేత వంటి సమస్యలను ఎదుర్కోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ వృక్షారోపణను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాధే గ్రూప్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు

# ఎల్.బి నగర్ కాలనీలో చెట్ల తొలగింపు

--స్థానికుల సమస్యకు పరిష్కారం



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 23.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ పరిధిలోని ఎల్‌బి నగర్ కాలనీలో అంగన్‌వాడీ స్కూల్ సర్కిల్ వద్ద ప్రమాదకరంగా పెరిగిన చెట్లు ఇండ్లపైకి వాలి, విద్యుత్ కేబుల్ వైర్లకు ఆటంకం కలిగిస్తున్నాయి. ఈ సమస్యపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేసి వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.స్థానిక కాలనీ పెద్దల విజ్ఞప్తి మేరకు జిహెచ్ఎంసి ఆర్టికల్చర్ విభాగం అధికారులను పిలిపించి, ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించారు. దీంతో అక్కడి నివాసితులకు ఏర్పడిన ఇబ్బందులు పూర్తిగా తొలగించబడ్డాయి.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, రవికుమార్ గౌడ్, రమేష్, శేఖర్, హర్జీత్ సింగ్ పాల్గొన్నారు. అలాగే స్థానిక కాలనీ పెద్దలు అశోక్, శ్రీధర్, శంకర్, ఆర్టికల్చర్ సూపర్‌వైజర్ గణేశ్ తమ సిబ్బందితో కలిసి పాల్గొని పనులను పర్యవేక్షించారు.స్థానికులు స్పందిస్తూ, తమ సమస్యను వెంటనే పరిష్కరించిన అధికారులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎస్ ఆర్ కింద బ్యాంకుల సేవలు అభినందనీయం

- ఎంపీ మల్లు రవి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్?ఆర్?) లో భాగంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వనపర్తిలోని పీఎం శ్రీ గర్ల్స్? స్కూల్?లో 500 సైకిళ్లను పంపిణీ చేయడం అభినందనీయమని, ఈ కార్యక్రమం బాలికల విద్యకు ఎంతో తోడ్పాటునందిస్తుందని నాగర్? కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు.ఇకపోతే బ్యాంకర్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సమాజానికి తమ వంతు సహకారాన్ని, సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సిటీ స్కాన్ సెంటర్ ను ఏర్పాటు చేశారని, అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను కూడా వారు సామాజిక బాధ్యతగా నిర్మించారని తెలిపారు. ఇదేవిధంగా జిల్లాలో ఉన్న అందరూ బ్యాంకర్లు సమాజానికి తమ వంతు కృషిగా సామాజిక బాధ్యత కింద సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్? సురభి, బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ మనోజ్ శ్రీవాస్తవ, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.శివకుమార్ , మున్సిపల్ ఛైర్ పర్సన్ మాధవి,డీఈఓ అబ్దుల్ ఘని తదితరులు పాల్గొన్నారు.బ్యాంక్ ఆఫ ఇండియా సీఎస్ ఆం కింద బాలికలకు సైకిళ్లను అందజేసిన ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించడం హర్షనీయం

- వైశ్యులంతా కాంగ్రెస్ ప్రభుత్వం వైపే ఉన్నారు
- తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొద్దుటూరు అశోక్ గుప్తా



**తలకొండపల్లి ఏప్రిల్22 (ప్రజాజ్యోతి);** ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం ఎంతో హర్షనీయమైన విషయమని రంగారెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొద్దుటూరి అశోక్ గుప్తా అన్నారు.గురువారం ఆయన మాట్లా డుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏర్పాటు చేశారని అదేవిధంగా శ్రీ వాసవి మాత జయంతిని ప్రభుత్వ లాంఛనాల ప్రకారం అమ్మవారి జయంతిని నిర్వహించేందుకు అధికారిక ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఆర్య వైశ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఆర్యవైశ్యులంతా ఎల్లప్పుడూ కాంగ్రెస్ వైపే ఉన్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైశ్యులకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు పేర్కొన్నారు..

## కన్నులపండువగా శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం



**తలకొండపల్లి ఏప్రిల్22;(ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామములో శ్రీ మల్లికార్జున బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం తెల్లవారుజామున శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవము అంగరంగ వైభవంగా వేద పండితుల దంపతులచే ఆలయ పూజారులు.విట్టల్ జి. శివానంద్.ఉప సర్పంచ్ ఎన్నెండ్ల రవీందర్ రెడ్డి అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహి ంచారు.అనంతరం పెద్ద పటం,అగ్నిగుండ మహోత్సవము.స్వామివారిని పూర్వవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ,ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బక్కి కుమార్,మాజీ ఎంపిటిసి దేవాలయ చైర్మన్ బండెల సుధాకర్ రెడ్డి,చిత్తరంజన్ దాస్,మైసగర్ల చిన్న జంగయ్య,సొల్లు సుధాకర్,గ్రామ వార్డు సభ్యుల వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్యాస్ సంక్షోభానికి చెక్... పెల్లెట్ స్టవ్‌లే ప్రత్యామ్నాయం

### - చిన్న హోటళ్లకు తక్కువ ఖర్చుతో పెద్ద ఉపశమనం

### - చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):**ఎల్పీజీ కొరతతో ఇబ్బందులు పడుతున్న చిన్న హోటళ్లు, మెస్‌లకు ఊరట కలిగించే దిశగా బయోమాస్ పెల్లెట్ గ్యాసిఫైయర్ స్టవ్‌ల వినియోగంపై చేవెళ్లలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ యువత రూపొందించిన పెల్లెట్ స్టవ్‌ల వినియోగ విధానాన్ని స్థానిక రెస్టారెంట్, హోటల్, మెస్ యజమానులకు ప్రదర్శించారు. అవగాహన కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... యుద్ధ పరిస్థితుల కారణంగా ఏర్పడిన ఎల్పీజీ కొరతను దృష్టిలో ఉంచుకుని చిన్న వ్యాపారులకు మేలు చేసేలా ఈ స్టవ్‌లను పరిచయం చేస్తున్నామని తెలిపారు. గ్యాస్‌తో పోలిస్తే తక్కువ ఖర్చుతో వినియోగం సాధ్యమవుతుందని, పర్యావరణానికి అనుకూలమని పేర్కొన్నారు. జొన్న సొప్ప, వరి పొట్టు, మక్క బుట్టలు వంటి వ్యవసాయ వ్యర్థాలతో తయారయ్యే పెల్లెట్స్ వినియోగం రైతులకు అదనపు ఆదాయం అందిస్తుందని చెప్పారు. దేశం భారీగా ఎల్పిజి దిగుమతులపై ఖర్చు చేస్తున్న నేపథ్యంలో పెల్లెట్ వినియోగం పెరిగితే ఆర్థికంగా లాభం చేకూరుతుందని వివరించారు. ఏ విపత్తు వచ్చినా ప్రజల కోసం పనిచేయడం తమ బాధ్యత అని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, శంకర్‌పల్లి బీజేపీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, కౌన్సిలర్లు పెద్దోళ్ల దయాకర్, కరికే మీనాక్షి సత్యనారాయణ, శర్వలింగం, ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఇంద్రసేనరెడ్డి, వడ్ల నందు, శ్రీకాంత్ రెడ్డి, గణేష్, విఠల్ రెడ్డి తదితరులు, జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ టీం సభ్యులు, స్థానిక హోటల్ యజమానులు పాల్గొన్నారు.



## పారిశ్రామిక డీకార్బనైజేషన్ కోసం భారత్, స్వీడన్ భాగస్వామ్యం

**బంజారాహిల్స్,ఏప్రిల్23(ప్రజాజ్యోతి)** : ఇండియా, స్వీడన్ ఇన్నోవేషన్స్ యాక్సిలరేటర్ తన 27వ వర్క్‌షాప్‌ను స్వీడన్ క్లీన్‌టెక్ ప్రతినిధి బృందంతో కలిసి నగరంలో విజయవంతంగా నిర్వహించిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో వినూత్నమైన క్లీన్ టెక్నాలజీల వినియోగాన్ని వేగవంతం చేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కీలక పరిశ్రమల అధినేతలు, సాంకేతిక నిపుణులు మరియు సుస్థిరత రంగ నిపుణులు పాల్గొన్నారన్నారు. ఇండియా, స్వీడన్ ఇన్నోవేషన్స్ యాక్సిలరేటర్ అనేది క్లీన్‌టెక్ మరియు గ్రీన్ ఎనర్జీ రంగాల్లో సహకారాన్ని పెంపొందించడానికి స్వీడన్ చేపట్టిన కీలక ద్వైపాక్షిక కార్యక్రమం. స్వీడిష్ ఎనర్జీ ఏజెన్సీ సహకారంతో బిజినెస్ స్వీడన్ మరియు సీఐఐ సోరాబ్జీ గోద్రెజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం అమలవుతోందన్నారు స్వీడన్‌కు చెందిన క్లీన్‌టెక్ కంపెనీలు భారత మార్కెట్లోకి ప్రవేశించడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా నిరూపితమైన సుస్థిర సాంకేతికతలను భారతీయ పరిశ్రమలు పెద్ద ఎత్తున అందిపుచ్చుకోవడానికి ఈ ప్రోగ్రా మ్ మార్గనిర్దేశం చేస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ 27వ వర్క్‌షాప్‌ను కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సీఐఐ సోరాబ్జీ గోద్రెజ్ గ్రీన్




బిజినెస్ సెంటర్ ద్వారా నిర్వహించిందన్నారు. స్వీడిష్ ఎనర్జీ ఏజెన్సీ మరియు బిజినెస్ స్వీడన్ సంస్థలు దీనికి సహకారం అందించాయన్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశానికి చెందిన 40 ప్రముఖ కంపెనీలతో పాటు స్వీడన్‌కు చెందిన 7 ప్రముఖ క్లీన్‌టెక్ కంపెనీలు పాల్గొన్నాయన్నారు.

## టీజీఐఐసీ వేలంలో 10.09 ఎకరాల భూమిని దక్కించుకున్న రాజపుష్ప

RAJAPUSHPA®
PROPERTIES PVT. LTD
Shaping Innovations

**బంజారాహిల్స్,ఏప్రిల్23(ప్రజాజ్యోతి) :** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ రాజపుష్ప, ఉస్మాన్ నగర్‌లో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన భూ వేలంలో 10.09 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నంబర్ 1ను విజయవంతంగా దక్కించుకుందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఓ ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ ఈ వేలంలో ప్లాట్ నంబర్ 1, 6తో పాటు పలు భూములను అమ్మకానికి ఉంచగా, ప్లాట్ 1ను రాజపుష్ప దక్కించుకుందన్నారు. ఈ స్థలం కంపెనీకి చెందిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'రాజపుష్ప లైఫ్ స్టైల్ సిటీ'కి ఆనుకునే ఉంది. 400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ భారీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పక్కనే కొత్త స్థలాన్ని సొంతం చేసుకోవడం ద్వారా, ఈ ప్రాంతంలో తన అభివృద్ధి ప్రణాళికలను రాజపుష్ప మరింత బలోపేతం చేసిందన్నారు. రాజపుష్ప డైరెక్టర్ భరత్ రాజ్ రెడ్డి మాట్లాడుతూ: "ఈ భూమి మా 400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న టౌన్‌షిప్‌కు ఒక ముఖ్యమైన ముఖద్వారంగా నిలుస్తుంది. ఇక్కడ ఒక ప్రీమియం రిటైల్ మాల్ మరియు గేటెడ్ రెసిడెన్షియల్ కమ్యూనిటీతో కూడిన మిక్స్‌డ్-యూజ్ డెవలప్‌మెంట్‌ను ప్లాన్ చేస్తున్నామన్నారు. ఇది రాజపుష్ప లైఫ్ స్టైల్ సిటీ యొక్క మొత్తం ఎకోసిస్టమ్‌ను మరింత మెరుగుపరుస్తుంది." అని పేర్కొన్నారు.ఈ స్థలం మొత్తం విలువ సుమారు 517 కోట్లు కాగా, అంటే ఎకరానికి దాదాపు రూ.51.25 కోట్లు వెచ్చించారు. హైదరాబాద్‌లో భారీ స్థాయి ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ గమ్యస్థానాలను నిర్మించాలనే రాజపుష్ప నిబద్ధతలో ఈ కొనుగోలు మరో కీలక అడుగు అని అన్నారు

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు వెల్లువ

### -మాజీ కార్పొరేటర్లు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల ఘన అభినందనలు -- ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కోరుతూ శుభాకాంక్షలు

**అల్వాల్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )**
అల్వాల్ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డీ గారు మరియు శ్రీమతి మమతా రెడ్డి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతవ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లువ కురిసింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘకాలం కలిసి జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో మర్రి రాజశేఖర్రె డ్డీ మరింత విజయాలు సాధించాలని, ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరుకున్నారు. కుటుంబ జీవితంలోనూ ఆనందం, శాంతి, సౌఖ్యం ఎల్లప్పుడూ నెలకొనాలని ఆకాంక్షించారు.అనంతరం



ఎమ్మెల్యే ని కలిసిన నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ హర్షాతిరేక వాతావరణం నెలకొంది. కార్యకర్తలు నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దంపతుల పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం

### - చైర్మన్ విక్రమ్ కుమార్, కన్వీనర్ కృష్ణ యాదవ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చూపుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, రెండో విడత ఉద్యమంలో భాగంగా మే 5వ తేదీన ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 'ఒక రోజు నిరాహార దీక్ష' చేపట్టనున్నట్లు టీజీఈజేఏసీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ విక్రమ్ కుమార్ కన్వీనర్ కృష్ణ యాదవ్ ప్రకటించారు.ఈ మేరకు గురువారం వారు హైదరాబాద్ జిల్లా కలెక్టర్,జిల్లా మెజిస్ట్రేట్‌ను కలిసి నిరసన కార్యక్రమానికి సంబంధించిన నోటీసును అందజేశారు. ఏప్రిల్ 17న నిర్వహించిన భోజన విరామ నిరసన కార్యక్రమం విజయవంతమైనప్పటికీ, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,అందుకే జిల్లాలోని అన్ని అనుబంధ సంఘాల మద్దతుతో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు.రెండో పీఆర్సీ నివేదికను జూన్ 2లోగా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 13 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. వీటితో పాటు ఈహెచ్‌ఎస్ పథకానికి మార్గదర్శకాలు రూపొందించాలని,సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రధానంగా కోరుతున్నారు. ఈ నిరాహార దీక్షలో హైదరాబాద్ జిల్లాలోని ఉపాధ్యాయులు,గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి 64 పెండింగ్ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# తల్లిదండ్రుల సమక్షంలో ప్రగతి పత్రాలు

**షాబాద్ ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి )** ప్రాథమికోన్నత పాఠశాల చందన వెల్లి తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా గ్రామ సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనసూయమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుతుబుద్దీన్,గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు నరసింహులు, విజయేందర్, స్వప్నరాణి, తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి మాట్లాడుతూ... విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నటువంటి అన్ని సౌకర్యాలను వినియోగించుకొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసిస్తూ విద్యార్థులు వేసవి సెలవుల్లో ఆరోగ్య నియమాలు పాటించాలని వేసవిలో ఎక్కువగా ఎండలు ఉండటం వలన తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ చూపించాలని ఆరోగ్య నియమాలు తెలియాజేశారు. పాఠశాలకు ఆఖరి చివరి రోజు కావున వచ్చే విద్యా సంవత్సరం అత్యధికంగా విద్యార్థులు రావాలని ఉపాధ్యాయులను తల్లిదండ్రు ఉద్దేశించి మాట్లాడారు.వేసవి సెలవుల్లో పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నటువంటి వేసవి శిబిరంలో విద్యార్థులకు అందిస్తున్నటువంటి సంభాషణ నైపుణ్యాలు , ఆంగ్ల వ్యాకరణ తరగతులు , గానం, నృత్యం, ఏకపాత్రాభినయం వంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వాటిని వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరంలో



విద్యార్థుల నమోదును పెంచాలని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.అదే విధంగా పాఠశాల విద్యార్థులకు వడ్డించే సిబ్బందికి ప్రతినెలా తన సొంత డబ్బులతో సిలిండర్ అందిస్తానని తెలియజేస్తూ మద్యానబోజన సిబ్బందికి హామీ ఇవ్వడం జరిగింది.వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఉదయం అందించే అల్పాహారాన్ని మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా నిర్వర్తించాలని సిబ్బందికి తెలియజేస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

# కంఫర్ట్ ఎయిర్ ప్రాడక్ట్స్ సర్వీసెస్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ ప్రారంభం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** దక్షిణ భారతదేశంలో డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అతిపెద్ద ఆథరైజ్డ్ డీలర్ శ్రీ కంఫర్ట్ ఎయిర్ ప్రొడక్ట్స్ ల సర్వీసెస్ రజతోత్సవాన్ని పురస్కరించుకొని డైకిన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గోయల్ బంజారా హిల్స్ లో ఎక్స్‌పీరియెన్స్ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా, శ్రీ కంఫర్ట్ మధ్య కొనసాగుతున్న 25 ఏళ్ల భాగస్వామ్యం ఎంతో ప్రాధాన్యతతో కూడినదన్నారు. డైకిన్ ఇండియా కంఫర్ట్ కంటే కేవలం ఒక సంవత్సరం ముందు స్థాపించబడిందన్నారు. అందువల్ల ఈ రెండు సంస్థల ప్రయాణం ప్రారంభం నుంచే సమాంతరంగా కొనసాగిందని చెప్పారు.ఈ కాలంలో అనేక కీలక మైలురాళ్లను సాధించామన్నారు. దేశంలో అత్యంత నైపుణ్యం, విశ్వసనీయ భాగస్వాముల్లో శ్రీ కంఫర్ట్ ఒకటిగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ.. రూ.500 కోట్ల టర్నోవర్ చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ల మేనేజింగ్ డైరెక్టర్ కన్వల్జీత్ జావా మాట్లాడుతూ డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ఇటీవల భారతదేశంలో 'మోస్ట్ ట్రస్టెడ్ బ్రాండ్'గా నిలిచిందన్నారు. ఇది నాణ్యత, నమ్మకంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.12,000 కోట్ల టర్నోవర్ సాధించామన్నారు. 2030 నాటికి రూ.20,000 కోట్లను దాటే దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.ఈ ప్రయాణంలో కంఫర్ట్ తమకు అత్యంత విలువైన భాగస్వాముల్లో ఒకటన్నారు. కంఫర్ట్ తో కలిసి అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. భవిష్యత్తులో ఈ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించి, కొత్త శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా శ్రీ కంఫర్ట్ ఎయిర్ ప్రొడక్ట్స్ ల సర్వీసెస్ సీఈఓ బీ కల్యాణరామన్ మాట్లాడుతూ శ్రీ కంఫర్ట్ ఎయిర్ ప్రోడక్ట్స్ ల సర్వీసెస్ ను 2001లో ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు 1,10,000 హెచ్‌పీకి పైగా వీఆర్వీ సిస్టమ్స్, 17,000 టన్నుల డక్టెడ్ ఎయిర్ కండిషనింగ్, 35,000కు పైగా స్ప్లిట్ ఏసీ ఇన్‌స్టాలేషన్లను విజయవంతంగా పూర్తి చేశామన్నారు.పరిశ్రమలు,ఆసుపత్రులు, ప్రభుత్వ సంస్థలు,విద్యా సంస్థలు,ప్రీమియం నివాస ప్రాజెక్టులు వంటి విభిన్న రంగాలలో సేవలు అందిస్తున్నామని తెలిపారు.

# 18 గంటల్లో చైన్ స్నాచర్ అరెస్ట్ -- బంగారు గొలుసు స్వాధీనం

## అల్వాల్ పోలీసుల మెరుపు దర్యాప్తు -- నిందితుడు అదుపులోకి, వాహనం సీజ్

**అల్వాల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనను పోలీసులు అత్యంత వేగంగా ఛేదించి, కేవలం 18 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేసి, అపహరించిన బంగారు గొలుసును తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.2026 ఏప్రిల్ 21వ తేదీ సాయంత్రం సుమారు 7:15 గంటల సమయంలో, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్ మండలం పరిధిలోని పంచశీల ఎన్‌క్లేవ్, రోడ్ నం.13 వద్ద చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకంది. బాధితురాలు శ్రీమతి పెద్దిరాజు జానకి దేవి (70), మార్కెట్ నుండి ఇంటికి తిరిగి వస్తుండగా, ఒక గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెనుక నుంచి వచ్చి ఆమె మెడలో ఉన్న సుమారు 6 తులాలు (దాదాపు 67 గ్రాములు) బంగారు మంగళసూత్ర గొలుసును బలవంతంగా లాక్కెళ్లాడు.ఆ సమయంలో గొలుసు రెండు ముక్కలుగా విరిగిపోగా, నిందితుడు గొలుసును అపహరించి అక్కడి నుంచి పరాంయ్యాడు. ఈ ఘటనలో బాధితురాలి మెడకు గాయాలు కూడా అయ్యాయి. అనంతరం ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.372/2026గా భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 309(4) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.2026 ఏప్రిల్ 22న మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో, మాచాబొల్లారం ఐస్ ఫ్యాక్టరీ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నప్పుడు, అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని గుర్తించారు. అతను ఎచీ14జజు1416 నంబర్ గల ఎయీూ ఎక్సెల్ వాహనంపై ప్రయాణిసుండగా అదుపులోకి తీసుకుని అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పోలీసుల



విచారణలో అతను చైన్ స్నాచింగ్ చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడిని మనోజ్ అలియాస్ మనోజ్ కుమావత్ (24)గా గుర్తించారు. అతను మాచాబొల్లారం ప్రాంతంలో కూరగాయల దుకాణం మరియు చెరకు రసం వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. స్వస్థలం రాజస్థాన్ రాష్ట్రంలోని పాలి జిల్లా జతరాన్ గ్రామం.సుమారు 67 గ్రాముల బంగారు గొలుసునేరానికి ఉపయోగించిన ఎయీూ ఎక్సెల్ ద్విచక్ర వాహనం నింది తుడిని ఏప్రిల్ 22న సాయంత్రం 5:20 గంటలకు అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోంది.సాయంత్రం సమయంలో ఒంటరిగా వెళ్లే మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని అల్వాల్ పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా 100 నంబర్‌కు కాల్ చేయాలని కోరారు.పోలీసుల ప్రతిభకు ప్రశంసలు:ఈ కేసును వేగంగా ఛేదించడంలో మల్కాజ్‌గిరి డీసీపీ, అదనపు డీసీపీ, బేగంపేట్ ఏసీపీ మరియు అల్వాల్ ఎస్‌హెచ్‌ఓ పర్యవేక్షణలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వీరబాబు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నరసింహరావు మరియు వారి బృందం, డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ జీవన్ కుమార్, పీసీ రమాకాంత్, డబ్ల్యూపీసీ యోగితా సింగ్ ల కృషి విశేషంగా నిలిచింది.

# 'ఆర్టీసీ కార్మికుల బంద్ కు సంపూర్ణ మద్దతు

## ఎరుకల మల్లేష్ గౌడ్ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** తెలంగాణ ఆర్టీసీ జేఏసీ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని హస్తినాపురం బీజేపీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, 2017 నుంచి అలవెన్సులు పెంచడం, 8 గంటల షిఫ్ట్ అమలు---ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన విమర్శించారు.ఆర్టీసీ కుటుంబాలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి రేవంత్ రెడ్డి ను ముఖ్యమంత్రిగా చేసాయని, కానీ ఆయన ఇప్పుడు కార్మికుల కృషిని విస్మరించారని ఆరోపించారు.హామీలు వెంటనే అమలు చేయకపోతే కార్మికులకు మద్దతుగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.

# ఆర్టీసీ రక్షణకు సమ్మె బాటలో కార్మికులు

## హామీల అమలుకై ఏప్రిల్ 20 నుంచి ఆందోళన -- డిమాండ్ల సాధనకై ఐక్య పోరాటం



**అల్వాల్ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి )** హకీంపేట్ డిపో రెండవ రోజు ఆర్టీసీ సంస్థ రక్షణతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీజీఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఏప్రిల్ 20 నుంచి ప్రారంభమైన ఈ సమ్మె ఏప్రిల్ 22 వరకు మొదటి డ్యూటీ నుంచే కొనసాగిందని నాయకులు తెలిపారు.హకీంపేట్ డిపో వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, తమ డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గోపు శ్రీనివాస్, ఎల్.కే పవన్ కుమార్ యాదవ్, రాజేందర్, సుజిత్ కుమార్, నాగరాజు, తులసీరామ్, పి. పద్మ, పుష్పలత, వినోద, నాగమణి, భాగ్యలక్ష్మి, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

1. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి.
2. 2021 వేతన సవరణను 30% ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి, 2025 వేతన సవరణ కూడా అమలు చేయాలి.
3. మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ప్రతినెల ?400 కోట్లు ఆర్టీసీకి చెల్లించాలి.
4. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, బెడ్ విన్నర్ పోస్టులను పర్మినెంట్ చేయాలి.
5. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి, గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలి.
6. డ్రైవర్లు, కండక్టర్లపై పనిభారం తగ్గించి ఖఫీూా, జ్రూఖ వేధింపులు నిలిపివేయాలి.
7. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలి.
8. అద్దె బస్సులు, డ్రైవర్లను ఆర్టీసీలో విలీనం చేయాలి.
9. బలవంతపు బదిలీలను రద్దు చేసి, 2019 సమ్మె కేసులను ఎత్తివేయాలి.
10. మహిళా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.
11. రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచి ఖాళీలను భర్తీ చేయాలి.
12. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించాలి.

## తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో మహిళ అగ్రహ యాత్ర

**- హాపీజ్పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్**
**-జిహెచ్ఎంసి ట్యాంక్ బాండ్ కార్యాలయం నుండి ఇందిరా పార్క్ వరకు**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ నీచ రాజకీయాలను నిరసిస్తూ,మహిళా ఆగ్రహ యాత్రలో పాల్గొనుటకు హఫీజ్ పేట్ డివిజన్ , హుడా కాలనీ నుండి అధిక సంఖ్యలో బీజేపీ మహిళా కార్యకర్తలతో కలిసి బయల ుదేరడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి , హఫీజ్ పెట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్,మాజీ కౌన్సిలర్ రమణయ్య,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలా,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,పవన్ కుమార్,శ్రీనివాస్,బీజేపీ మహిళా నాయకురాలు శోభా,నాగమణి, శాంత,పల్లవి, జ్యోతి,బాలామణి,చిన్ మయ్, కిషోరి, తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన మహిళ లోకం -- మహిళాగ్రహం తో కాంగ్రెస్ ఓటమి ఖాయం

**- మారబోయిన రవికుమార్ యాదవ్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి**

**- ఈనెల 17 న భారత నారి లోకానికి చీకటి రోజు**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**33% మహిళ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో వీగిపోవడానికి కారకులైన కాంగ్రెస్ కూటమి పై ఈరోజు బీజేపీ మహిళ మోర్చా ఆధ్వర్యంలో ట్యాంక్ బండ జిహెచ్ఎంసి కార్యాలయం నుండి ఇందిరాపార్క్ వరకు జరగబోయే మహిళా ఆక్రోష్ ర్యాలీలో మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుండి,శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి వేలాది మంది మహిళలు పాల్గొని తమ ఆక్రోశాన్ని తెలిపారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... మహిళ రిజర్వేషన్ గురించి మహిళ లోకం దశాబ్దాల కాలం నుండి కోటి ఆశలతో ఎదురుచూస్తుంటే...ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పార్టీ మహిళ బిల్లు సపోర్ట్ చేకుండా వీగిపోయేలా చేసి మహిళ ద్రోహి గా చరిత్రలో నిలబడిపోయారు.నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో ప్రతి రాష్ట్రానికి 50% పెంచుతాం అని చెప్పినా... బీజేపీ ఎక్కడ బలపడుతుందో అనే భయంతో మహిళ బిల్లు పాస్ కాకుండా అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. అదే మహిళ బిల్లు పాస్ అయింటే.. చట్ట సభలలోనే కాకుండా అన్ని రంగాలలో మహిళలు ముందడుగు వేసే వారు.మహిళ బిల్లు భారత నారి లోకానికి ఆత్మగౌరవానికి, మహిళాభివృద్ధికి ప్రతీక.ఇలాంటి చారిత్రాత్మకమైన గొప్ప బిల్లును ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ కి రానున్న ఎన్నికల్లో ఓటమి ఖాయం అని రవి కుమార్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు రాజు శెట్టి,విష్ణు దత్తు, వినయ ,పద్మ ,వరలక్ష్మి ,కాంచన కృష్ణ ,విజయ లక్ష్మి,సరోజా రెడ్డి భారతి, జ్యోతి,లక్ష్మి,నాగలక్ష్మి,సుజాత,కౌసల్య, దుర్గాబాయి,రేణుక, స్రవంతి,పుష్పవతి,కవిత ,లలిత,చామంతి, మొదలగు వారు పాల్గొన్నారు.ఓ

## అడ్వకేట్ అకుల మహేష్ కుమార్‌కు మీడియా ప్రతినిధుల ఘన సన్మానం



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడిగా నూతనంగా ఎంపికైన వికారాబాద్‌కు చెందిన అడ్వకేట్ అకుల మహేష్ కుమార్‌కు స్థానిక మీడియా మిత్రులు ఘన సన్మానం నిర్వహించారు. బార్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపికైన అనంతరం తొలిసారి స్వగ్రామమైన వికారాబాద్‌కు విచ్చేసిన ఆయనకు ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, మహేష్ కుమార్ ఈ స్థాయికి చేరుకోవడం వికారాబాద్ జిల్లా న్యాయవాదులకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. అడ్వకేట్ అకుల మహేష్ కుమార్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యునిగా న్యాయవాదుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణా బహిర్గతం -- 69 సిలిండర్లు స్వాధీనం

వాహన తనిఖీల్లో బొలెరో పట్టివేత -- ఇద్దరు డెలివరీ బాయ్స్ అరెస్ట్, కేసు నమోదు



**అల్వాల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )** అల్వాల్ పరిధిలో గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణా ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో పెద్ద ఎత్తున గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.2026 ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 00:57 గంటలకు, ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అసిస్టెంట్ సివిల్ సప్లై కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న గంగిరెడ్డి ప్రదీప్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం, పోలీసు శాఖ నుండి అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా, ఏప్రిల్ 22వ తేదీ సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో హస్మత్‌పేట్‌లోని అంజయ్య నగర్ ప్రాంతంలో పోలీసులు, సివిల్ సప్లై అధికారులతో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు.

ఈ తనిఖీల సమయంలో యూ34రూ8006 నంబర్ గల బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో మొత్తం 69 ఇండియన్ గ్యాస్ గృహ వినియోగ సిలిండర్లు తరలిస్తున్నట్లు గుర్తించారు. వీటిలో 55 సిలిండర్లు ఖాళీగా ఉండగా, 14 సిలిండర్లు నిండుగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.సిలిండర్ల రవాణా గురించి ప్రశ్నించగా, వాహనంలో ఉన్న వ్యక్తులు సరైన ఆధారాలు లేదా అనుమతులు చూపించలేకపోయారు. దీంతో, ఈ సిలిండర్లను అధిక ధరలకు ప్రజలకు విక్రయించేందుకు అక్రమంగా నిల్వ చేసి తరలిస్తున్నట్లు అధికారులు అనుమానించారు.

ఈ కేసులో పట్టుబడిన వ్యక్తులు:

1. అనిల్ సావన్ (22 సంవత్సరాలు), తండ్రి: రామ్ స్వరూప్, వృత్తి: డ్రైవర్/డెలివరీ బాయ్, నివాసం: బన్సవాడ నగర్, బియాసన్, రాజస్థాన్
2. అనిల్ కిలేర్ (21 సంవత్సరాలు), తండ్రి: ఓం ప్రకాష్, వృత్తి: డెలివరీ బాయ్, నివాసం: సమ్రో గ్రామం, ఓసియన్ తాలూకా, జోధ్‌పూర్, రాజస్థాన్

మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేసిన గ్యాస్ సిలిండర్లను అల్వాల్‌లోని హిందుస్థాన్ గ్యాస్ కంపెనీకి అప్పగించి, పంచనామా నిర్వహించారు. అదేవిధంగా వాహనం మరియు నిందితులను అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించి తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.

ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం



**ఉప్పల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఇకపై చెల్లుబాటు కాదని, దానిపై ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవడానికి వీల్లేదన్న హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాంనిజం నిలకడ మీద తేలుతుందనే నానుడిని తన తీర్పుతో హైకోర్టు మరోసారి నిరూపించింది కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన ఘోరాతి ఘోరమైన గోబెల్స్ ప్రచారం, హైకోర్టు తీర్పుతో పటాపంచలైంది ఈ తీర్పునిచ్చిన హైకోర్టుకు ధన్యవాదాలు.కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేసి చూపెట్టారు కానీ ఇవ్వాళ కాంగ్రెస్ అసమర్థతతో మళ్లీ ఉమ్మడి రాష్ట్రంలో లాగా తాగునీటికి కటకట ఏర్పడింది. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా మళ్లీ ట్యాంకర్ల దందా మొదలయ్యిందిరేవంత్ కు ప్రజల పట్ల సోయి లేదు, పరిపాలన అంటే తెలియదు, కొత్తవి సృష్టించే తెలివిలేదు.”కమిషన్స్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్”లోని సెక్షన్ 8(దీ) ప్రకారం ఎవరి మీదైనా అభియోగాలు మోపే ముందు వారి అభిప్రాయాలను కూడా రికార్డ్ చేయాలి..కానీ అది జరగలేదునివేదిక పూర్తికాకముందే, అధికారికంగా బయటకు రాకముందే అసెంబ్లీలో చర్చించడం, మీడియాకు లీకులు ఇవ్వడం వెనుక ముమ్మాటికీ రాజకీయ కుట్ర దాగి ఉంది ఈ విచారణ ప్రక్రియ అంతాలోపభూయిష్టంగా సాగింది, సహజ న్యాయ సూత్రాలను (ప్రిన్సిపుల్స్ అఫ్ నేచరల్ జస్టిస్ ) తుంగలో తొక్కి ఏకపక్షంగా ఒక పార్టీకి అనుకూలంగా ఈ నివేదిక రిపోర్ట్ తయ్యార్ చేసారు కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద చల్లి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ ల ను బద్నాం చేయాలని చూసిన ప్రభుత్వానికి ఈ తీర్పు చెంపపెట్టు వంటిదివిచారణకు మేము వ్యతిరేకం కాదు, కానీ ఆ విచారణ పారదర్శకంగా ఉండాలి.. కమిషన్ ల పేరుతో కక్ష సాధింపు రాజకీయాలు సరైనవి కావు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర బి ఆర్ ఎస్ సీనియర్ పసుల ప్రభాకర్ రెడ్డి మాజీ స్టార్టింగ్ కౌన్సెలింగ్ సభ్యులు గొల్లు అంజయ్య ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కాశం మహిపాల్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి జేరిపోతుల ప్రభుదాస్ పన్నాల దేవేందర్ రెడ్డి కంటెస్టెడ్ కార్పొరేటర్ నేమురి మహేష్ గౌడ్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఇంద్రయ్య బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బి ఆర్ ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ నాయకులు అన్ని డివిజన్ల మాజీ బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ మచ్చా బొల్లారం నుంచి మహిళా అగ్రహ ర్యాలీకి భారీ మద్దతు

**బస్సుల్లో తరలి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు -- కార్యక్రమ విజయానికి ఐక్య కృషి**

**అల్వాల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )**మహిళల హక్కుల పరిరక్షణ, మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మహిళా అగ్రహ ర్యాలీకి మచ్చా బొల్లారం డివిజన్ నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఒకేచోట చేరి, ర్యాలీ విజయవంతానికి తమ మద్దతును ప్రకటిస్తూ బస్సులో బయలుదేరారు.ఈ సందర్భంగా డివిజన్‌లో ఉదయం నుంచే ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకరించి, నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు.నాయకులు మాట్లాడుతూ, మహిళల గౌరవం కాపాడటం ప్రతి సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని విమర్శిస్తూ, మహిళల సంక్షేమం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అగ్రహ ర్యాలీ ద్వారా మహిళల స్వరం బలంగా వినిపిస్తుందని తెలిపారు.అల్వాల్ మచ్చా బొల్లారం డివిజన్ నుంచి బయలుదేరిన బస్సులు నినాదాలతో కదిలి వెళ్లగా, మార్గమంతా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని సంకల్పంతో అందరూ ఒకే వేదికపైకి రావడం విశేషంగా నిలిచింది.



ఈ ర్యాలీ ద్వారా మహిళల సమస్యలపై సమాజం దృష్టి సారించి, మహిళలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

**-కండక్టర్లు, డ్రైవర్లకు మద్దతుగా నిలిచిన బి ఆర్ ఎస్**
**-డిజెఎస్ నాయకుడు సోమశేఖర్**





**తాండూరు ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి:-** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. వికారాబాద్ జిల్లా తాండూర్ ఆర్టీసీ డిపో వద్ద డ్రైవర్లు కండక్టర్లు శాంతియుతంగ నిరసన తెలుపుతూ తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ నిరసన ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు నాయకులు సంఘీభావం తెలపి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిసి ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించి వాళ్లకు న్యాయం చేయాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులకు కనీసం నిరసన తెలిపే పరిస్థితి కూడా ఇవ్వరా అంటూ ఆందోళన వ్యక్తపరిచారు. ధర్నా వద్ద నీడ కోసం వేసుకున్న టెంటు తీసివేయడమే కాకుండా నిర్వాహకుడి పై కేసు పెట్టడం ఎలా చూడాలంటూ ప్రశ్నించారు. ఆర్టీసీ ఉద్యోగులు ప్రశాంతంగా వారి డిమాండ్ల కోసం నిరసన ధర్నా తెలుపుతున్నప్పటికీ పోలీసులు ఎందుకు అత్యుత్సాహం చూపిస్తున్నారని మండిపడ్డారు. ఓవైపు ఆర్టీసీ ఉద్యోగులు నిరసన తెలుపుతుంటే మరోవైపు పోలీసుల పహారా మధ్య బస్సులను ఇతర ప్రాంతాలకు తరలించడం పై ఆర్టిసి ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగ సంఘం జేఏసీ నాయకులు, డ్రైవర్లు కండక్టర్లు బిఆర్ఎస్, డిజె ఎ స్, పి డి ఎస్ యు నాయకులు ఉన్నారు.

# ఈనెల 25,నఅఖిలభారత శాంతి సంఘీభావ సమావేశం.

## ఏజేఆర్ ఫంక్షన్ హాల్ మోమిన్ పేట.



**మోమిన్ పేట్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** అఖిలభారత శాంతి సంఘీభావ సమావేశమును 25న, మోమిన్,పేట మండల కేంద్రంలోని ఏజేఆర్ ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఏఐపిఎస్ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరేందర్ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం నాయకులు సభ్యులు ప్రపంచ శాంతిని కోరుకునే వారంతా తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.

# వికారాబాద్‌లో జనగణన శిక్షణ

**- డిజిటల్ విధానంతో సమర్థ నిర్వహణపై కలెక్టర్ దృష్టి**




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** జనగణన-2027 తొలి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇండ్ల గణన, మ్యాపింగ్ వంటి పనులను ఖచ్చితత్వంతో చేపట్టాలని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. దేశంలో తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్న నేపథ్యంలో, యాప్ ద్వారా కుటుంబ వివరాల నమోదు సక్రమంగా జరగాలని పేర్కొన్నారు. యాప్ నిర్వహణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా పనిచేసి, పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిరంతర కృషి: ఎమ్మెల్యే బీఎంఆర్

**- అగ్గనూర్‌లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ ప్రారంభం**
**- ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్**



**యాలాల (ఏప్రిల్ 23): ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం తన ప్రధాన లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.యాలాల మండలం అగ్గనూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రూ.42 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులు,సైన్స్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే,విలువల ఆధారిత విద్యను విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అగ్గనూర్ పాఠశాల ప్రశాంత వాతావరణంతో పాటు క్రమశిక్షణకు నిలయంగా ఉందని ప్రశంసించారు. క్రీడా పోటీల్లో పాఠశాల నియోజకవర్గ స్థాయిలో ముందంజలో ఉందన్నారు.పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడానికి కృషి చేస్తానని, ఉపాధ్యాయులు కోరిన నాలుగు అదనపు గదులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు.అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరిచినట్లు చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నందున విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జూన్ నెల నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.విద్యార్థులు బాగా చదివి గురువుల మాట వినాలని,జీవిత లక్ష్యాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదని సూచించారు.తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి,క్రమం తప్పకుండా పాఠశాలకు పంపే బాధ్యత తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు, యాలాల సహకార సంఘం మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, అగ్గనూర్ గ్రామ సర్పంచ్ మంజుల భీమప్ప,ఉప సర్పంచ్ వెంకటయ్య, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అమృతయ్య, మాజీ చైర్మన్ బాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ భీమప్ప,సంగెం హన్మంతు,ముదిరాజ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు భీమయ్య,యువజన నాయకుడు వీరేశం,కలాల్ చంద్రశేఖర్ గౌడ్, సుదర్శన్ గౌడ్,యాలాల తహసీల్దార్ వెంకటస్వామి,ఎంపీడీఓ కృష్ణారావు,ఎంపీవో ఆనంద్‌రావు,పంచాయతీ కార్యదర్శి రమాదేవి,పాఠశాల బృందం,విద్యార్థులు, అభిమానులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భగీరధుడు పరోపకారానికి ప్రతీక

**- కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** భగీరధుడు మహా జ్ఞాని, పరోపకారానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రాజశ్రీ భగీరథ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంతటి కష్టాలైనా లెక్కచేయకుండా లక్ష్యాన్ని సాధించే దృఢసంకల్పం భగీరథుని వ్యక్తిత్వమని కొనియాడారు. కఠోర శ్రమతో సాధించిన విజయాలను 'భగీరథ ప్రయత్నం'గా అభివర్ణించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డిపిఓ జయసుధ, డిడబ్ల్యూఓ కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎంఆర్

**-నెరవేరిన పేదల సొంతింటి కల -**
**- ఆనందంలో లబ్ధిదారులు**
**- యాలాల, ముద్దాయిపేట్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం**
**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**యాలాల (ఏప్రిల్ 23): ప్రజా జ్యోతి** యాలాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.వివిధ కుటుంబాల సభ్యుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా తమ సొంతింటి కల నెరవేరడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే బీఎంఆర్‌కు యాలాల పేరి రాజేందర్ రెడ్డి సర్పంచ్ శివయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం యాలాల మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో రూ.7 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడను,యాలాలలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.అలాగే ముద్దాయిపేట్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం కేవలం ఒక కట్టడం మాత్రమే కాకుండా ప్రజలకు సేవలు అందించే కేంద్రంగా నిలవాలని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి పంచాయతీ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ముద్దాయిపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,యాలాల సహకార సంఘం మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి,యాలాల గ్రామ సర్పంచ్ సీహెచ్ శివయ్య, ముద్దాయిపేట్ సర్పంచ్ రుద్రమణి, ఉప సర్పంచ్, మాజీ జిల్లా కోఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అమృతయ్య, మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, సంగెం హన్మంతు, మండల యువజన నాయకుడు వీరేశం, కలాల్ చంద్రశేఖర్ గౌడ్, తహసీల్దార్ వెంకటస్వామి,ఎంపీడీఓ కృష్ణారావు,ఎంపీవో ఆనంద్‌రావు,వివిధ శాఖల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగ హోదా ఇవ్వాలి

**- ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి**

**- డా. మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)**: వికారాబాద్ బస్ డిపో ఎదుట సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. గతంలో కే.సి.ఆర్ ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల డ్రైవర్లు, కండక్టర్లపై పని ఒత్తిడి పెరిగిందని, సమ్మె నేపథ్యంలో కాంట్రాక్ట్ డ్రైవర్లను నియమించడం ప్రజల భద్రతకు ప్రమాదమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున కార్మికులకు మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా డా. మెతుకు ఆనంద్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి ధారూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై వేడెక్కిన రాజకీయ వాగ్వాదం

**- రేవంత్ రెడ్డి పేదల ఇల్లు కూల్చే "కూలేశ్వరుడు"**

**- కెసిఆర్ కు మద్దతుగా డా. మెతుకు ఆనంద్ విమర్శలు**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాజకీయాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు మరోసారి చర్చనీయాంశంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను భగీరథుడితో పోలుస్తూ, ఈ ప్రాజెక్టును చారిత్రాత్మకంగా నిలిచే అభివృద్ధి కార్యంగా డా. మెతుకు ఆనంద్ అభివర్ణించారు. తెలంగాణ రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టు కల్పతరువుగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.ఇక ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టును "కూలేశ్వరం"గా చిత్రీకరించడం విషప్రచారమని ఆరోపించారు. పేదల ఇళ్ల కూల్చివేతల నేపథ్యంలో రేవంత్ రెడ్డిని "కూలేశ్వరుడు"గా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన ఆరోపణలు, వివాదాల నేపథ్యంలో హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డి వైఖరిని బహిర్గతం చేసిందని ఆయన వ్యాఖ్యానించారు. న్యాయస్థానం ముందు వాస్తవాలు బయట పడినట్టు తెలిపారు. ప్రజా పాలన పేరుతో వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై డా. ఆనంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆర్టీసీ సమ్మె ప్రభావం లేకుండా కట్టుదిట్టమైన భద్రత

**- వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా హామీ**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, వికారాబాద్ బస్ డిపోను ప్రత్యక్షంగా సందర్శించి భద్రతా పరిస్థితులను సమీక్షించారు. టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె పిలుపు దృష్ట్యా డిపో వద్ద పరిస్థితులను ఆమె సమగ్రంగా పరిశీలించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి, బస్సుల రాకపోకలు, సిబ్బంది హాజరు తో పాటు ప్రస్తుత పరిస్థితులపై వివరాలు సేకరించారు. బందోబస్తులో ఉన్న పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, సమ్మె నేపథ్యంలో విధులకు హాజరయ్యే డ్రైవర్లు, సిబ్బందికి పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్తులైన బస్సులకు నష్టం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించి ఆందోళనలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని మూడు డిపోలలో పరిస్థితి శాంతియుతంగా కొనసాగుతోందని, విధులకు హాజరయ్యే డ్రైవర్లు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యాలు కొనసాగించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.



## వివాహ కానుకగా పుస్తె మెట్టెలు అందజేత పేరి సరిత రాజేందర్ రెడ్డి

**యాలాల (ఏప్రిల్ 23): ప్రజా జ్యోతి** యాలాల మండల కేంద్రంలో కీర్తిశేషులు ఉప్పలి మొగులయ్య కుమార్తె వివాహ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి సతీమణి సరితరెడ్డి వివాహ కానుకగా పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వధూవరులకు ఆశీస్సులు తెలియజేసి,వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు సభ్యులు మలిగేరి నర్సమ్మ, భాగ్యలక్ష్మి,వసంత లక్ష్మి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి--తల్లిదండ్రుల సమావేశం విజయవంతం



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** వికారాబాద్‌లోని శివారెడ్డిపేట సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల,కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సంక్షేమ వారోత్సవాలు"లో భాగంగా నాలుగవ రోజు విద్యార్థి--తల్లిదండ్రుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాంస్థల విద్యా ప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏ ఎస్ డబ్ల్యూ ఓ ప్రశాంత్ , ప్రిన్సిపల్ రమాదేవి బహుమతులు అందజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులకు 'పాద పూజ' నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాలపై ప్రశంసలు కురిపించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు మానస, వెంకటేశం, శ్రీలక్ష్మి, కవిత, సుమ, భాగ్య, స్ర వంతి, జహంగీర్, సిద్ధార్థతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**కేసు నమోదు చేసిన ఎస్ఐ**

**శ్రీశైలం యాదవ్**

**బషీరాబాద్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదుచేశామని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు ఎస్ఐతెలిపినవివరాలప్రకారం గురువారం ఉదయం సుమారు ఆరున్నర గంటల సమయంలో మంతట్టి వాగు నుండి మంతట్టి గ్రామం లోకి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని నమ్మదగిన సమాచారం రావడంతో పెట్రోలింగ్ విధుల్లో ఉన్నటువంటి బషీరాబాద్ పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లగా మంతటి గ్రామ శివారులో మంతటి గ్రామానికి చెందిన తిరుపతి ప్రవీణ్ కుమార్, తండ్రి మహిపాల్ అనే వ్యక్తి యొక్క ట్రాక్టర్ ఇంజన్ నెంబర్ టీఎస్ 34 కే 4268 మరియు ట్రాలీ నెంబర్ టీజీ 34టి ఆర్5037 గల దానిలో ఇసుక రవాణా చేస్తుండగా పోలీసు వారు ఆపి అట్టి రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాల గురించి అడగగా తమ వద్ద



ఎలాంటి పర్మిషన్స్ లేకపోవడంతో పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు